క్లుప్తంగా

ఘనంగా డోలోత్సవం



అంతర్వేదిలో స్వామివారి సన్నిధిలో నిర్వహిస్తున్న డోలోత్సవం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని క్షేత్రంలో ఆదివారం డోలా పౌర్ణమి సందర్భంగా అర్చకులు డోలోత్సవం ఘనంగా నిర్వహించారు. క్షేత్రంలోని మెరకవీధిలో నాలుగుకాళ్ల మండపంలో అర్చకులు ప్రత్యేక వేదికపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆశీనులు చేసి, ఈ కార్యక్రమం నిర్వహించారు. తొలుత స్వామివారికి స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు విశేష పూజలు చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, ఎంపీటీసీ బైరా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం



బాధితురాలికి సాయం అందజేస్తున్న రాపాక

సఖినేటిపల్లి: కేశవదాసుపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొల్లాబత్తుల సుగుణకుమారికి సఖినేటిపల్లి రత్నాలపేటకు చెందిన ఎన్నారై గొల్ల విజయప్రకాష్ రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. వైఎస్సార్ సీపీ అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు ఈ మొత్తాన్ని ఆమెకు అందజేశారు. వైస్ ఎంపీపీ రాపాక దీవెన కుమారి, నాయకులు కొల్లాబత్తుల చిట్టిబాబు, యెనుముల చిట్టిబాబు, చొప్పల మత్తయ్యకుమార్, రాపాక సూర్యప్రకాష్, తాడి సహదేవ్, యెనుముల సింహాచలం పాల్గొన్నారు.

ఈసారి రాజోలు వైఎస్సార్ సీపీదే..

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రాపాక, గొల్లపల్లి



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న రాపాక, గొల్లపల్లి

మలికిపురం: సార్వత్రిక ఎన్నికల్లో రాజోలు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీయే విజయం సాధిస్తుందని పార్టీ అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు, రాజోలు అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు వ్యాఖ్యానించారు. ఆదివారం మలికిపురంలో పార్టీ సీనియర్ నాయకులు కేఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, అభిమానులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు ఐకమత్యంలో ప్రజల్లోకి వెళ్లి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి, ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టి, వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు దూది సాయిబాబు, కందుల విజయకుమార్, గెడ్డం తులసీ భాస్కరరావు, రాజ్యలక్ష్మి, కొప్పిశెట్టి లక్ష్మి, ఏడిద లక్ష్మి, రాపాక వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

రావులపాలెం: కూలీ పని చేస్తుండగా ప్రమాదంలో కాలు విరిగి, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి అక్షయ సేవా సంస్థ సభ్యులు రూ.13 వేల ఆర్థిక సాయం అందజేసినట్టు సంస్థ సభ్యులు ఆదివారం తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా చాగల్లు మండలం కుంకుడుమిల్లి గ్రామానికి చెందిన ఇంజె రవికుమార్ కాంట్రాక్టు కూలీపని చేస్తుండగా, ప్రమాదవశాత్తు కాలు విరిగింది. ఇతనికి తల్లిదండ్రులు లేరు. విషయం తెలుసుకున్న సంస్థ ప్రతినిధులు రాజమహేంద్రవరంలోని ఆస్పత్రికి వెళ్లి, బాధితుడికి సాయం అందించారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు

అంబాజీపేట: ఇసుకపూడి శివారు జక్కంశెట్టి వారిపాలెంలో భూ సమేత వేంకటేశ్వరస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. నవగ్రహ మండపారాధన హోమాలు, మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి ఆరాధన, హోమాలు, జపాలు నిర్వహించారు. ఈ నెల 27న స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నారు.

కొత్తపూల ఉత్సవాలు ప్రారంభం



మోదుగుపూలతో అలంకరించిన గరగ

ఆలమూరు: చింతలూరులో ఉన్న నూకాంబిక అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం రెండో అంకం ప్రారంభమైంది. స్థానిక ఆలయ ఆవరణలో కొత్తపూల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మన్యసీమ నుంచి తెచ్చిన మోదుగుపూలను అమ్మవారికి ప్రతిరూపమైన గరగకు అలంకరించారు. రోజు విడిచి రోజు కొత్తపూల ఉత్సవాలను నిర్వహిస్తారు. ఏప్రిల్ ఆరు వరకూ ఈ ఉత్సవాలు జరుగుతాయని ఈఓ కృష్ణ తెలిపారు.

జగనన్నతోనే పేదల అభ్యున్నతి

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి
- టీడీపీ, జనసేన నుంచి వంద మంది వైఎస్సార్ సీపీలో చేరిక



ఖండ్రిగలో వైఎస్సార్ సీపీలో చేరిన మాజీ సర్పంచ్ సత్యవాణి, గణేష్‌కు పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



వైఎస్సార్ సీపీలో చేరిన చింతలూరు కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

కొత్తపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే బడుగు, బలహీన వర్గాలు ఆర్థికాభ్యున్నతి సాధించాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని ఖండ్రిగ మాజీ సర్పంచ్, గడచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన సాదే సత్యవాణి, ఆ పార్టీ నాయకుడు సాదే గణేష్ సుమారు వంద మంది దళిత, బీసీ సామాజిక వర్గాల కార్యకర్తలతో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని గుర్తించి ఆ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు వారి ఆధ్వర్యంలో నల్లా వీరాస్వామి, పల్లి సత్యనారాయణ, నల్లా సత్తియ్య, ఎల్లే క్రిష్టోఫర్, నల్లా వెంకటస్వామి, నామాడి ఏసోబు, నామాడి ప్రశాంత్, దాసరి నాగరాజు, పల్లి ధనలక్ష్మి సహా సుమారు వంద మంది వైఎస్సార్ సీపీలో చేరగా, వారికి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, వెనుకబడిన వర్గాల సంక్షేమాన్ని గత టీడీపీ ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాజకీయాలతో సంబంధం లేకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. తద్వారా ఆర్థికంగా చేయూతనిచ్చిందన్నారు. రాజకీయ, ప్రభుత్వ, నామినేటెడ్ పదవుల్లో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. తద్వారా అణగారిన వర్గాలకు అరుదైన గౌరవం దక్కిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా విశ్వాసంతో జగన్ ప్రభుత్వం మరిన్ని మంచి పథకాల ద్వారా బడుగు, బలహీనవర్గాలకు మంచి రోజులు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, మాజీ సర్పంచ్ పితాని రాంబాబు, ఖండ్రిగ వీడీసీ కన్వీనర్ దూనబోయిన శ్రీనివాసరావు, గ్రామ అధ్యక్షుడు బొక్కా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక

ఆలమూరు: మండలంలోని చింతలూరుకు చెందిన టీడీపీ–జనసేన నేతలు ఆదివారం కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. నియోజకవర్గంలో అసలైన సామజిక న్యాయం వైఎస్సార్ సీపీతోనే సాధ్యమంటూ గ్రామానికి చెందిన పిల్లి శంకరం, గుత్తుల కిరణ్ ఆధ్వర్యంలో పలువురు రావులపాలెం మండలంలోని ఊబలంక పర్యటనలోనున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువా వేసి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో సుమారు 60 శాతం మేర పదవులను ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలకు కట్టబెట్టిన ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందని ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చెప్పారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు హామీ ఇచ్చారు. పార్టీ నేతలు నామాల శ్రీనివాసు, మార్గని యేసు, అత్తిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మిథున్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

రాజోలు: రాజోలు నియోజకవర్గంలో ఈ నెల 26న జరిగే ఉభయ గోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ కో–ఆర్డినేటర్, ఎంపీ మిథున్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని రాజోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన తాటిపాక మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన రాజోలు మండల పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. చాకలిపాలెం బాలాజీ ఫంక్షన్ హాలులో ఈ నెల 26న పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయ శంఖారావం పూరించేందుకు ఎంపీ మిథున్‌రెడ్డి దిశానిర్దేశం చేస్తారన్నారు. అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావుతో పాటు, నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు సమావేశానికి హాజరవుతారన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ గెద్దాడ సత్యనారాయణ, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, మాజీ ఎంపీటీసీ మెడబల రాజ్‌కుమార్, మద్దుల కాసు తదితరులు పాల్గొన్నారు.

విప్లవాత్మకంగా సంక్షేమ పథకాలు

వైఎస్సార్ సీపీ రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు



గోగన్నమఠం సమావేశంలో మాట్లాడుతున్న గొల్లపల్లి

మామిడికుదురు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో విప్లవాత్మకంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి, వారిలో చైతన్యం తీసుకురావాలని వైఎస్సార్ సీపీ రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గోగన్నమఠంలో ఆదివారం జరిగిన కార్యకర్తల సమావేశానికి పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్ అధ్యక్షత వహించారు. పార్టీ సీనియర్ నేత భూపతిరాజు సత్తిబాబురాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గొల్లపల్లి మాట్లాడుతూ పార్టీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఈ నెల 26వ తేదీన నియోజకవర్గంలో పర్యటిస్తారని, ఆ పర్యటనను విజయవంతం చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని విజయపథంలో నడిపించి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండో పర్యాయం సీఎంను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. సమావేశంలో పార్టీ నేతలు సాగి సత్యనారాయణరాజు, భూపతిరాజు సతీష్, సూరిశెట్టి బాబి, కటకంశెట్టి ఆదిత్య, యెరుబండి సూరిబాబు, చేట్ల సత్యనారాయణ, సాగి చిరంజీవి రాజు, ముత్యాల శ్రీనివాసరావు, కోరుకొండ దేవ, చేట్ల విఘ్నేశ్వరరావు, జగతాని రాజు, భూపతి మహేంద్ర, ఉచ్చుల విష్ణు, ఉచ్చుల మోహన్, కంచి శ్రీరామ్, యెరుబండి సత్యనారాయణమూర్తి, ఉల్లంపర్తి చిన్న పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

మలికిపురం: వైఎస్సార్ సీపీ తిరిగి అధికారంలోకి రావడానికి పార్టీ శ్రేణులంతా కష్టపడి, బాధ్యతాయుతంగా పని చేయాలని పార్టీ రాజోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మలికిపురంలో ఆదివారం జరిగిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. వివిధ వర్గాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని ఆయా వర్గాలకు వివరించాలని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని చెప్పారు. ఈ నెల 26న చాకలిపాలెంలో జరిగే రాజోలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల చైర్మన్లు, రాష్ట్ర డైరెక్టర్లు, సొసైటీ ప్రెసిడెంట్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బల్ల ప్రసన్నకుమారి, పార్టీ మండల అధ్యక్షుడు అడబాల వీరబ్రహ్మాజీరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నల్లి డేవిడ్, గెడ్డం తులసీ భాస్కరరావు, గుబ్బల గౌరివెంకటపద్మావతి, గుబ్బల వీరవెంకట సత్యనారాయణ, బల్ల రత్నరాజు, బుచ్చియ్య మాష్టారు, రమేష్ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గొల్లపల్లికి సత్కారం

సఖినేటిపల్లి: సఖినేటిపల్లిలంక గ్రామంలో శనివారం రాత్రి వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్లా నాగరాజు అధ్యక్షతన మరో సీనియర్ నాయకుడు ముత్యాల నాని ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా రాజోలు అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు పాల్గొన్నారు. ఆయనను నాని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని గొల్లపల్లి కోరారు. నాయకులు నడింపల్లి వెంకట సుబ్బరాజు, వాడపల్లి రాజబాబు, వాస్కూరి తాతయ్య, కొల్లాబత్తుల కుమార్ పాల్గొన్నారు.

అభ్యర్థుల గెలుపు బాధ్యత మీదే..

వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలతో ఎంపీ అభ్యర్థి రాపాక



మూడు తూములు సెంటర్లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాపాక

సఖినేటిపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలాపురం ఎంపీ, రాజోలు అసెంబ్లీకి వైఎస్సార్ సీపీ తరఫున పెట్టిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందని ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాదరావు అన్నారు. ఆదివారం స్థానిక మూడు తూములు సెంటర్లో పార్టీ మండల అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్ అధ్యక్షతన పార్టీ మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పార్టీ కో–ఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఈ ప్రాంత పర్యటనకు ఎప్పుడు పిలుపునిచ్చినా, సిద్ధంగా ఉండాలని రాపాక కోరారు. ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిన నేపథ్యంలో తటస్థులందరినీ పార్టీ వైపు చేరదీసుకునేలా చూడాలని కోరారు. అలాగే త్వరలో కొత్త మేనిఫెస్టో రానున్నదని, కలిసికట్టుగా ప్రయాణించి, విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, వైస్ ఎంపీపీలు రాపాక దీవెన మారి, రుద్రరాజు చిన రాజా, కోఆప్షన్ మెంబర్ బి.నోబుల్ ప్రభాకర్, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, చేనేత విభాగం ప్రతినిధి జాన శంకరరావు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండారు కాశీ, మండల ఏఎంసీ చైర్మన్ ఇంజేటి శామ్యూల్‌రాజు, నాయకులు గొల్లపల్లి శ్రీధర్, దొంగ నాగ సత్యనారాయణ, ఈద రవిరెడ్డి, రుద్రరాజు రంగరాజు, గెడ్డం అమ్ములు, నల్లి మోహన్, తాడి సహదేవ్, నల్లి ప్రేమానందం, నల్లి సుధీర్, మహిళా ప్రతినిధులు పెదపాటి నాగలక్ష్మి, మొల్లేటి మహేశ్వరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రాభివృద్ధి

వైఎస్సార్ సీపీ పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి విప్పర్తి



శ్రీరామభక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద పార్టీ నేతలతో విప్పర్తి వేణుగోపాలరావు

పి.గన్నవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రం అభివృద్ధి చెందిందని పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ముంగండపాలెం, గాజులగుంటలో ఆదివారం ఆయన ప్రజలను కలుసుకుని మాట్లాడారు. జగన్ పాలనలో జరిగిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తమకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. సర్పంచ్ శృంగవరపు లక్ష్మణరావు, నాయకులు నాగాబత్తుల సూర్యనారాయణ, కుడుపూడి నాగార్జున, దేశిరాజు సీతారామయ్య, యాండ్ర ఏసునాగేశ్వరరావు, మట్టపర్తి సూర్యనారాయణ, ఉందుర్తి ఏసుబాబు, కొక్కిరి రవికుమార్, అడ్డగళ్ల శ్రీను, విప్పర్తి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భక్తాంజనేయ స్వామికి పూజలు

ముంగండపాలెం శివారు గాజులగుంట బ్రిడ్జి వద్ద నిర్మించిన ఆలయంలో శ్రీరామ భక్తాంజనేయ స్వామివారి విగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ అభ్యర్థి విప్పర్తి, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు స్వామిని దర్శించుకుని, పూజలు చేశారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం

రావులపాలెం: వార్షిక నవాహ్నిక కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఆదివారం స్థానిక అలివేలు మంగా పద్మావతి ఆండాల్ సహిత వేంకటేశ్వర స్వామివారికి పుత్రకామేష్టి హోమం ఘనంగా నిర్వహించారు. తొలుతగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి ఉదయానే సుప్రభాత సేవ, సహస్ర నామార్చనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని ఉత్సవ మూర్తులను రథంపై ఉంచి గోవింద మాలధారులు పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వాడపల్లి కమలనాథ్ ఆచార్యులు ఆధ్వర్యంలో పలు పూజా కార్యక్రమాలు జరిపారు. రాత్రికి స్వామివారికి అశ్వ వాహనోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్వామి వారి సేవలో ఎమ్మెల్యే

గ్రామంలో ఉన్న అలివేలు మంగా పద్మావతీ ఆండాళ్ సమేత వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన రథోత్సవంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. స్వామి వారి రథాన్ని లాగారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అజెండా

– పీసీసీ నేత గౌతమ్

మామిడికుదురు: ఎన్నికల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అజెండాను రూపొందించి, కాంగ్రెస్ పార్టీ సమాయత్తమవుతోందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. మామిడికుదురులో ఆదివారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కర్ణాటకలో ఆరు గ్యారంటీలు, తెలంగాణలో ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అదే స్ఫూర్తితో దేశంలో ఐదు గ్యారంటీలు, 25 అంశాలను దేశ ప్రజల ముందుంచి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామన్నారు. కేంద్రం తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సుదీర్ఘ పోరాటం చేస్తున్న రైతులను మోడీ ప్రభుత్వం అణచివేస్తోందని, వారిపై కాల్పులు జరుపుతోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడంతో పాటు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో పార్టీ నేతలు మాచవరపు శివన్నారాయణ, అప్పన శ్రీరామకృష్ణ, గెడ్డం వెంకటేశ్వరరావు, నీతిపూడి బాలసత్యనారాయణ, బత్తుల సురేష్‌బాబు, వానరాశి దొరబాబు, వానరాశి దుర్గారావు పాల్గొన్నారు.

ప్రజలకు అల్లా ఆశీస్సులు : జగ్గిరెడ్డి



ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం: రంజాన్ మాసంలో ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు ఎంతో పవిత్రమని, ఈ మాసంలో చేసే ప్రార్థనలతో అల్లా ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకుని ఆదివారం రాత్రి రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో కాలవ గట్టు వద్ద ఉన్న మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

లక్కవరం విద్యార్థిని సౌమ్య ప్రతిభ



సౌమ్యను అభినందిస్తున్న అధ్యాపకులు

మలికిపురం: ఇంటర్మీడియెట్ ఫస్టియర్ విద్యార్థిని లక్కవరం గ్రామానికి చెందిన వలవల సౌమ్య, ఒడిషాలోని బాలషోర్ ఫకీర్ మోహన్ విశ్వ విద్యాలయంలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో విశేష ప్రతిభ కనబరిచింది. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం తరఫున ఈ నెల 16 నుండి 22 వరకు శిబిరంలో పాల్గొని, అక్కడ ఆంధ్రప్రదేశ్ చరిత్ర విభాగంలో ప్రదర్శన ఇచ్చి, అక్కడి గవర్నర్ రఘుబార్‌దాస్ ప్రశంసలు అందుకుంది. ఆదివారం కళాశాలలో ఆమెకు అభినందన కార్యక్రమం జరిగింది.

సర్ప వాహనంపై స్వామి ఊరేగింపు

మామిడికుదురు: మాకనపాలెంలో ఉన్న అనంత లక్ష్మీ, భూదేవి సమేత సత్యనారాయణస్వామి వారి 72వ దివ్య తిరు కల్యాణ మహోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఆదివారం సర్ప వాహనంపై స్వామి వారు విహరించారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, బాణసంచా కాల్పులు, భక్తుల ఆనందోత్సాహాల నడుమ గ్రామోత్సవం జరిగింది.

కలసికట్టుగా పనిచేయాలి

సఖినేటిపల్లి: కాంగ్రెస్ పార్టీ టిక్కట్టు అధిష్టానం ఎవరికీ ఇచ్చినా అందరూ కలిసికట్టుగా విజయానికి కృషి చేయాలని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రుద్రరాజు గోపాలకృష్ణంరాజు అన్నారు. ఆదివారం అంతర్వేదిలో ఆయన మాట్లాడారు. ఒక్కొక్క అసెంబ్లీకి 5 నుంచి 10 మంది టికెట్టు కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు.

క్షయ నిర్మూలనకు సమష్టి కృషి

ఆలమూరు: సమాజాన్ని పట్టి పీడిస్తున్న క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టి కృషి చేయాలని కొత్తపేట డివిజన్ అదనపు జిల్లా వైద్యాధికారి ఎం.సుమలత అన్నారు. చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సువర్చలాదేవి, ఆర్.మల్లికార్జున్, డి.సాయికిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా క్షయ నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలు, రోగులకు చికిత్స విధానాన్ని సీహెచ్‌ఓ పి.రాధాకృష్ణ, ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతికుమార్, హెచ్‌ఈలు బి.సూర్యనారాయణ, ఏవీవీ రాజా వివరించారు. అనంతరం ఆయా పీహెచ్‌సీలకు చెందిన వైద్యారోగ్య, ఆశా సిబ్బంది గ్రామ పుర వీధుల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మామిడికుదురు: మామిడికుదురు జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 1971–76 బ్యాచ్ విద్యార్థులు సమ్మేళనంలో పాల్గొని, ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంపీపీ కుసుమ వనజకుమారి, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, భజరంగ్‌లాల్ బియానీ, సజ్జాద్ హుస్సేన్, నయినాల సుబ్బలక్ష్మి, కొల్లాబత్తుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మానవాళి పాప పరిహారానికే..

- ఘనంగా మట్టల ఆదివారం
- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
- సండే స్కూల్స్ బాలల ర్యాలీలు



కొత్తపేటలో బిషప్ అబెద్నగో ఆధ్వర్యంలో ర్యాలీ



తాటిపాకలో గొల్లపల్లి ఇంటి వద్ద ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు

కొత్తపేట: సర్వలోక రక్షకుడు ఏసుక్రీస్తు జయోత్సాహంతో రారాజుగా యెరూషలేము ప్రవేశించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని మట్టల ఆదివారం కార్యక్రమాలు గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు. వివిధ క్రైస్తవ మందిరాల పాస్టర్లు, సంఘ పెద్దల ఆధ్వర్యంలో సండే స్కూలు బాలలు ఆనందోత్సాహాలతో రంగురంగుల పుష్పాలను అమర్చిన మట్టల (ఈత ఆకులు)ను చేతపట్టి, క్రైస్తవ గీతాలను ఆలపిస్తూ ర్యాలీలు నిర్వహించారు. స్థానిక పినిపేవారిపేటలో ప్రవచన దేవుని సంఘం, యెరూషలెం చర్చ్ సంఘ కాపరి బిషప్ జి.అబెద్నగో ఆధ్వర్యంలో లిటిల్ ఏంజిల్స్ సండే స్కూలు బాలలు మట్టలతో ర్యాలీలు నిర్వహించారు. కొత్తపేట, వాడపాలెం, అవిడి, చెరుగూడెం ప్రాంతాల్లో ఊరేగారు. ప్రజలందరికీ శుభాలు కలగాలని బిషప్ అబెద్నగో ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ ఎలిషెన్ కుమార్, పెద్దలు, సండే స్కూల్ టీచర్లు పాల్గొన్నారు. స్థానిక బీబీసీ చర్చిలో రెవ వైఎస్ ప్రదీప్, జేమ్స్ ఫౌండేషన్ షోరోమ్ ప్రేయర్ టెంపుల్ పాస్టర్ బ్రదర్ రవిశాస్త్రి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు.

అత్యంత భక్తిశ్రద్ధలతో..

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. ప్రభువైన క్రీస్తుకు శిలువ వేసే ముందు ఆదివారాన్ని మట్టల ఆదివారం పర్వదినంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. క్రైస్తవులు ఈత మట్టలు చేతబూని గ్రామ, పుర వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. కొత్తూరులోని బాప్టిస్ట్ చర్చి మత ప్రబోధకుడు అనిల్‌కుమార్, ఆలమూరులోని హోలీ చర్చి నిర్వాహకుడు ఎస్.జాన్ సుధాకర్, పెంతుకోస్తు చర్చిలో పి.డేవిడ్‌రాజు, మడికిలోని బిలీవర్ చర్చిలో యు.సుందరం విజయం, పెనికేరులో ఖండవిల్లి సత్యానందంతో పాటు, అనేక గ్రామాల్లోని మత ప్రబోధకుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

ఆనందోత్సాహాలతో..

మామిడికుదురు: మండలంలోని పలు చర్చిల వద్ద క్రైస్తవులు మట్టల ఆదివారాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. ఏసుక్రీస్తు తమ పాపాలను అంగీకరించి, హృదయ పరివర్తన చెందే విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు. అప్పనపల్లి, పెదపట్నంలంక, మామిడికుదురు, నగరం, మొగలికుదురు, ఈదరాడ, లూటుకుర్రు, ఆదుర్రు, పాశర్లపూడిలంక, గోగన్నమఠం, కరవాక, కొమరాడ, పెదపట్నం తదితర గ్రామాల్లో కార్యక్రమాలు జరిగాయి.

ఐపీసీ చర్చిలో..

సఖినేటిపల్లి: అంతర్వేది దేవస్థానం గ్రామంలోని ఐపీసీ చర్చిలో ఆదివారం మట్టల పండగ సందర్భంగా వేడుకలు జరిగాయి. చర్చి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పిల్లలు మట్టలతో భక్తి గీతాలను ఆలపించారు. గ్రామంలోని ప్రధాన రహదారుల్లో మట్టలతో ఊరేగారు.

గొల్లపల్లి ఆధ్వర్యంలో ప్రార్థనలు

రాజోలు: రాజోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు స్వగృహం వద్ద మట్టల ఆదివారం ప్రార్థనలు నిర్వహించారు. తాటిపాక గ్రామానికి చెందిన పలువురు పాస్టర్లు గ్రామాల్లో క్రీస్తుగీతాలను ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి గొల్లపల్లికి రాబోయే ఎన్నికల్లో మంచి జరగాలని పాస్టర్లు ప్రార్థించారు.

విశ్వాసుల ర్యాలీ

రావులపాలెం: బేతెస్థ ప్రార్థన మందిరం పాస్టర్లు ఎస్.మేరీప్రియ, ఎస్.రక్షణ్‌రాజా ఆధ్వర్యంలో మట్టల ఆదివారం జరిగింది. గ్రామంలోని వీధుల్లో సంఘ విశ్వాసులు ర్యాలీ నిర్వహించారు.